జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం



## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

సోమవారం 16, మార్చి, 2026 | 11 పేజీలు


## సాగునీరు అందించాలి

### ఎమ్మెల్యేకు సర్పంచుల వినతి



కొడిమ్యాల, మార్చి 15,(ప్రజాజ్యోతి) : మండలంలోని డబ్బు తిమ్మయ్యపల్లి,రాంసాగర్, హిమ్మత్‌రావుపేట, శనివారంపేట గ్రామాలకు సాగునీరు అందక రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పలు గ్రామాల సర్పంచులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిశీలించి త్వరితగతిన పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏలేటి కమలాకర్ రెడ్డి, రాంసాగర్ సర్పంచ్ నీలగిరి గంగారావు, సురకంటి ముత్యం రెడ్డి, డబ్బు జగన్‌మోహన్ రెడ్డి,బైరి సంజీవ్, అరె మధు, గండి హరికృష్ణ, డబ్బు శ్రీనివాస్ రెడ్డి, అరె మల్లేశం, సత్తయ్య, రవి, మల్లేశం పాల్గొన్నారు.

## పెద్దపులి దాడి..

# ఆవు మృతి

### అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ హెచ్చరిక



కొడిమ్యాల, మార్చి 15,(ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం దమ్మయ్యపేట గ్రామ శివారులో పెద్దపులి దాడిలో ఆవు మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గంగారాం తండా గ్రామానికి చెందిన తేజావత్ నరహరి అనే రైతు శనివారం సాయంత్రం పొలం పనులు ముగించుకొని పశువులను పొలం వద్ద కట్టేసి ఇంటికి వెళ్లాడు. ఆదివారం ఉదయం పొలం వద్దకు వెళ్లి చూడగా తన ఆవు మృతిచెందినట్లు గుర్తించాడు. దాడి జరిగిన తీరును గమనించి పెద్దపులి దాడి చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశాడు. వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో వారు అక్కడికి చేరుకొని పరిశీలించారు. అనంతరం అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పాదముద్రలు, ఆవుపై ఉన్న గాయాల ఆధారంగా పెద్దపులి దాడి చేసినట్లు నిర్ధారించారు. ఈ ఘటనతో గ్రామస్తులు, రైతులు భయాందోళనకు గురయ్యారు. ఇటీవల అటవీ ప్రాంత శివారు గ్రామాల్లో అడవి జంతువుల సంచారం పెరుగుతుండటంతో పశువులు, రైతుల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అటవీ ప్రాంత శివారు గ్రామాల రైతులు, గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు. పొలం పనులకు వెళ్లే సమయంలో గుంపులుగా వెళ్లాలని, రాత్రి వేళల్లో పశువులను అడవి ప్రాంతాలకు సమీపంలో వదలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు.



## మానవత్వమే

# పరమార్థం

### భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన కోరుట్ల యువకులు

### ముస్లిం సోదరులకు ఆత్మీయ ఇఫ్తార్ విందు

### మతాల సరిహద్దులు దాటి మమతల సందేశం

2లో

కోరుట్ల,మార్చి 15 ప్రజాజ్యోతి : కోరుట్ల పట్టణంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచేలా స్థానిక మిత్రబృందం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఆత్మీయ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ మానవత్వానికి ప్రతీకగా నిలిచింది.ఇఫ్తార్ సమయానికి ముందు నుంచే పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, వివిధ మతాలకు చెందిన ప్రజలు కార్యక్రమ స్థలానికి చేరుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఖర్జూరాలు, పండ్లు, శర్బత్ మరియు ఇతర ప్రత్యేక వంటకాలతో ఉపవాసాన్ని విరమించారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నమాజ్ నిర్వహించగా ఇతర మతాలకు చెందిన స్నేహితులు కూడా గౌరవంగా పాల్గొని మత సామరస్యాన్ని చాటిచెప్పారు.

రాయికల్, మార్చి 15 (ప్రజా జ్యోతి) తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణలో రాయికల్ మున్సిపాలిటీలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణంలో శుభ్రత కార్యక్రమం చేపట్టడంతో పాటు ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి పట్టణ ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. అలాగే పట్టణ పారిశుధ్య కార్మికులకు రక్షణ కోసం పిపిఇ కిట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ కట్కం రవీందర్, కౌన్సిల్ సభ్యులు,మున్సిపల్ కమిషనర్, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఏడబ్ల్యు డబ్ల్యు సిబ్బంది, సిహెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.



## రాయికల్ మున్సిపాలిటీలో శుభ్రత,

# ప్లాస్టిక్ అవగాహన

### ఆరోగ్య శిబిరం

## మన్నెగూడెంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఘన ఆవిష్కరణ



భీమారం , మార్చి15 (ప్రజా జ్యోతి) : మండలంలోని మన్నెగూడెం గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డా.బాబా సాహెబ్ అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆదివారం ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి మాదిగ తత్వవేత్త,పరిశోధకులు డా. తాళ్లపల్లి మనోహర్,గాంధీ హాస్పిటల్ న్యూరో సర్జన్ డా. నందిగామ ప్రతాప్ ముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు.అనంతరం జరిగిన సభలో వక్తలు డా. చౌటి ప్రభాకర్, డా. రాజు, డా. గంగరాజు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, తేలు రాజేందర్ మహనీయుల సేవలను స్మరించుకుంటూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డా. సురేష్ ఏనుగంటి, మురళి ఏనుగంటి, సంఘం అధ్యక్షుడు అంబాటి ఈశ్వర్, ఏనుగంటి జలంధర్, సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## చిన్న చిన్న మనస్పర్థల కారణంగా వ్యక్తి ఆత్మహత్య



(గొల్లపెల్లి ప్రజాజ్యోతి మర్చి15) : గొల్లపల్లి మండలం చిల్వకోడూరు గ్రామానికి చెందిన కాంపల్లి రాము వయసు 26 సంవత్సరాలు కులం ఎస్సీ మాదిగ అతడు ఇంట్లో మనస్పర్థల కారణంగా తేదీ 13 శుక్రవారం రోజున ఉదయం 11.30 గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా చేయకుండా వెళ్లినాడు అని తెలిపారు ఆదివారం రోజున ఉదయం కోటిలింగాల గ్రామం గోదావరి నది లో తప్పిపోయిన రాము యొక్క శవం కనిపించినది అని తెలువగా వుట వుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఇట్టి విషయమై స్థానిక గొల్లపల్లి ఎస్ఐ ఎం కృష్ణ సాగర్ రెడ్డి కి మృతుడి తమ్ముడు కాంపల్లి లక్ష్మణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టమైనది ఎస్సై తెలిపారు

# మానవత్వమే పరమార్థం







**కోరుట్ల,మార్చి 15 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలో మత సామరస్యానికి ప్రతీకగా నిలిచేలా స్థానిక మిత్రబృందం ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఆత్మీయ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతూ మానవత్వానికి ప్రతీకగా నిలిచింది. ఇఫ్తార్ సమయానికి ముందు నుంచే పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు, వివిధ మతాలకు చెందిన ప్రజలు కార్యక్రమ స్థలానికి చేరుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం ఖర్జూరాలు, పండ్లు, శర్బత్ మరియు ఇతర ప్రత్యేక వంటకాలతో ఉపవాసాన్ని విరమించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నమాజ్ నిర్వహించగా ఇతర మతాలకు చెందిన స్నేహితులు కూడా గౌరవంగా పాల్గొని మత సామరస్యాన్ని చాటిచెప్పారు. మతాల మధ్య ఉన్న గోడలను తొలగిస్తూ స్నేహం, సహోదరభావం మరియు మానవత్వాన్ని పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.

– స్నేహమే మా మతం మానవత్వమే మా నినాదం

అనే సందేశంతో నిర్వహించిన ఈ ఇఫ్తార్ విందు కోరుట్ల పట్టణ ప్రజల ప్రశంసలు అందుకుంది. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని స్థానికులు పేర్కొన్నారు. రంజాన్ మాసం మనుషుల మధ్య ప్రేమ, సహనం, సేవా భావాన్ని పెంపొందించే పవిత్ర కాలమని పలువురు మత పెద్దలు తెలిపారు. మతాల సరిహద్దులు దాటి మమతల విందుగా మారిన ఈ ఇఫ్తార్ కార్యక్రమం కోరుట్లలో సామాజిక ఐక్యతకు ఒక మంచి ఉదాహరణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ట్రెసా జిల్లా అధ్యక్షులు యం డి వకీల్, టీఎన్జీవోస్ జిల్లా సహాధ్యక్షులు మహమూద్, టీచర్ల సంఘ నాయకులు రవూఫ్, ఏఎంసీ డైరెక్టర్ వాసీద్, సతీష్, జితేష్, శ్రీధర్, మహేష్ మిత్రబృందం యువకులు మరియు పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం



**కొనరావుపేట,మార్చి. 15(ప్రజాజ్యోతి)**

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు పూర్తవడంతో కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామనికి చెందిన మొకనపెల్లి బాలరాజు- చందన దంపతులు నూతన గృహ ప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించి కొత్త ఇంటిలోకి ప్రవేశించారూ. గ్రామ పెద్దలు ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు ఇల్లు మంజూరు చేయడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. ఇల్లు పొందిన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కు కృతజ్ఞతలు తెలిపారు.

### పదేళ్ల నిరీక్షణ కాంగ్రెస్ తో సాకారమైంది

సొంతింటి కల కోసం పదేళ్లుగా నిరీక్షిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంతో సాకారమైంది. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు అధికారులకు నాయకులకు విన్నవించుకున్న డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం




అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ఇందిరమ్మ ఇల్లు మంజూరై ప్రభుత్వం అందించిన సాయంతో ఇంటిని నిర్మించుకున్న. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కు ప్రత్యేక కృతజ్ఞతలు...

## గ్రామ సిబ్బందికి సన్మానం

## ఆరోగ్య పరీక్షలు నిర్వహణ



**ముస్తాబాద్, మార్చ్ 15 ( ప్రజా జ్యోతి):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం రోజున బదనకల్ గ్రామంలో గ్రామ సిబ్బందికి సన్మాన కార్యక్రమంతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, గ్రామ కార్యదర్శి నవ్య , ఏఎన్ఎం ప్రమీల , వార్డు మెంబర్లు యాదగిరి గౌడ్, సౌమ్య సురేష్ గౌడ్, పద్మ శ్రీనివాస్ గౌడ్, కారోబర్ సాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిగురు నరేష్ మాట్లాడుతూ, గ్రామ సిబ్బంది ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వారు చేసే పని పరిపూర్ణంగా ఉంటే సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు కూడా సమర్థవంతంగా పని చేయగలరని తెలిపారు. అందరి సహకారం మరియు కృషితో గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. గ్రామ సిబ్బంది ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండి గ్రామ ప్రజలకు తమ సేవలను నిరంతరం అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ముస్తాబాద్‌లో నూతన స్వశక్తి మహిళా భవనం భూమిపూజ కార్యక్రమం



**ముస్తాబాద్, మార్చ్ 15 ( ప్రజా జ్యోతి ):**

ముస్తాబాద్ మండల కేంద్రంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నూతన స్వశక్తి మహిళా భవనం నిర్మాణానికి భూమిపూజ ఆదివారం రోజున కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డి , ఇతర పార్టీ నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు. మహిళల అభివృద్ధి, సాధికారత కోసం నిర్మించబడుతున్న ఈ మహిళా భవనం భవిష్యత్తులో మహిళలకు అనేక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారంతా మహిళల పురోగతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అభినందించారు.

### పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన సామాగ్రి, నిత్యావసర వస్తువులు,యూనిఫామ్ పంపిణి చేసిన:-సర్పంచ్ గాదె స్రవంతి-సుధాకర్

రామగుండం ప్రజాజ్యోతి మార్చి 15



రామగుండం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులు .కార్యక్రమం లో భాగంగా అంతర్గాం మండలంలో ని ఆకెనపల్లి గ్రామం లో పారిశుధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ గాదె స్రవంతి సుధాకర్ . వార్డు సభ్యులు . సాగర్,ఉప్పులేటి మల్లమ్మ,ఉప్పులేటి పద్మ, మెండే కవిత,గ్రామ సెక్రటరీ . రమేష్, అవసరమైన సామాగ్రి, నిత్యావసర వస్తువులు యూనిఫామ్ పంపిణీ చేయడం జరిగింది. తదితరులు పాల్గొన్నారు

## సైనిక్ స్కూల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన



**చొప్పదండి ,మార్చి 15 (ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక్ పాఠశాలలో 'ప్రజా పాలన' 'ప్రగతి ప్రణాళిక-99' కార్యక్రమాలలో భాగంగా అగ్ని ప్రమాదాలపై ఆదివారం అవగాహన కల్పించారు. ప్రమాద బాధితులను రక్షించడం, మంటలనుండి ఎలా తప్పించుకోవాలన్న అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది ఇచ్చిన ప్రదర్శనలను విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది ఎం.కిషన్, కే.శ్రావణ్, ఇ. నాగరాజు, టి. సందీప్, ఎన్. నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రంలో నేడు మెగా వైద్య శిబిరం

**చొప్పదండి, మార్చి 15 (ప్రజాజ్యోతి):**
చొప్పదండి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మెగా ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన తెలిపారు.
ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య నిపుణులతో ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వందన, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ వేణుమాధవ్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ రోషన్ కుమార్, డెంటల్ వైద్య నిపుణులు డాక్టర్ శివ సంతోష్, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ రవి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## భజరంగ్ దళ్ కన్వీనర్ గా జాగిరి సాయి గణేష్



**చొప్పదండి, మార్చి 15 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి బజరంగ్ దళ్ కన్వీనర్ గా జాగిరి సాయి గణేష్ ఆదివారం నియమితులయ్యారు. చొప్పదండి బజరంగ్ దళ్ సురక్ష ప్రముఖుగా కల్లెం మనీష్ రెడ్డి, బజరంగ్ దళ్ సప్తహెక్ మెల్లన్ ప్రముఖుగా రాకేష్ ను నియమించారు. కాగా రామడుగు బజరంగ్ దళ్ ప్రఖండ సురక్ష ప్రముఖ గా బత్తిని మురళిని నియమించారు. జిల్లా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురికి ఈ బాధ్యతలు ప్రకటించారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ కార్మికులకు సన్మానం

**కొనరావుపేట,మార్చి.15(ప్రజాజ్యోతి)** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ ,పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి 99 రోజుల ప్రణాళిక లో భాగంగా అభినందిస్తూ షాల్వాలతో సన్మానించి సబ్బులు సరుపు మస్కులు బ్లౌజులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో గ్రామపంచాయతీ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ గ్రామాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వాసంపల్లి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నాయిని రాజయ్య, వార్డు సభ్యులు జాగిరి కిరణ్ గౌడ్ ,చిద్రవేణి నరేష్, జాగిరి లక్ష్మి, జిన్న సమత ,రేగుల మమత, మండల సమైక్య అధ్యక్షురాలు చిద్రవేణి భవిష్య ,ఐకెపి సిఏ వామ మహిత,




## మాన్యశ్రీ కాన్షిరాం 92 వ జయంతి వేడుకలు



**కోనరావుపేట, మార్చి. 15(ప్రజాజ్యోతి)**
కోనరావుపేట మండలం సుద్దాలలో మాన్యశ్రీ కాన్షిరాం, విగ్రహ ఆవిష్కరణ కమిటీ అధ్యకులు దొబ్బల స్వామీ, ఆధ్వర్యంలో కాన్షిరాం 92 వ జయంతి వేడుకలను పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కోనరావుపేట మార్కెట్ కమిటీ చెర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబెద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి ఎస్సి , ఎస్టీ ,ఓబీసీ , మైనార్టీలు అణగారిన వర్గాల రాజ్యాధికారం కోసం పోరాడిన మహనీయుడు మాన్యశ్రీ కాన్షిరాం అని కొనియాడారు. బహుజనులను ఏకం చేసి ఉత్తర ప్రదేశ్ లో అత్యధిక సీట్లు గెలిచి తనకు ముఖ్యమంత్రి చేయడానికి అవకాశం ఉన్న పదవిని తృణప్రాయంగా వదిలివేసి మాయావతిని ముఖ్య మంత్రిని చేసిన గొప్పవాడు కాన్షిరాం అని అన్నారు .

అనంతరం ఎన్నారై అంభోజ వెంటేష్, కాన్షిరాం జయంతి సందర్భంగా వాలీబాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయి , వార్డు సభ్యులు బుర్ర రమేష్ , కనకసిద్దిరాములు , ప్రణీత భూమేష్ , ఉపాధ్యక్షుడు ప్రభాకర్ , కోశాధికారి శేఖర్ , కొలనూరు సింగిల్ విండో మాజీ వైస్ చెర్మన్ మహేష్ , మాజీ ఎంపీటీసీ కాషవేణి మహేష్ , బీమ్ ఆర్మీ అధ్యక్షుడు ప్రవీణ్ , నాయకులు దొబ్బల నరేష్ , కచ్చకాయల మహేష్ , బాలరాజు, నీరటి సంజీవ్ , గెంటె శ్రీనివాస్ , దేవయ్య , రాజయ్య , మాసం సుమన్ సంజీవ్ , దాసు , మహేష్ , బొడ్డు ప్రశాంత్ , యువకులు పాత్రికేయులు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## పారిశుద్ధ కార్మికుల చలో హైదరాబాద్17న విజయవంతం చేయాలి



**గంభీరావుపేట మార్చి 15 (ప్రజా జ్యోతి):**
చలో హైదరాబాద్ 17వ తారీకు పారిశుద్ధ కార్మికుల హక్కుల పోరాటం గురించి హైదరాబాద్ వెళ్తున్నాం అని ఆదివారం రోజున గంభీరావుపేట మండలం పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ, పెండింగ్ వేతనాలు చెల్లించాలి మరియు మాకు మంత్రి సీతక్క ఇచ్చిన హామీల ప్రకారం వేతనాలు చెల్లించాలి పెంచిన వేతనాలు వచ్చే నెలలో ఫస్ట్ ఒకటో తారీకు నెల వేతనాలు చెల్లించాలి మాట తప్పి గ్రామపంచాయతీ తరఫున వేతనాలు తీసుకోవాలని మాట్లాడడం జరిగింది. సిఐటియు ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులు డిమాండ్స్ కొరకు అందరము హైదరాబాదు తండ్రి వెళు న్నామని, కార్మి కులకురావలసిన టువంటి హక్కుల కొరకై ఉద్యమం స్టార్ట్ చేసినప్పుడల్లా పాలకవర్గాలు సన్మానాలతో సరిపెడుతున్నారు. నేడు ఉన్నటువంటి ప్రభుత్వ యంత్రాంగం గాని ప్రజా పాలకులు గాని అనుకుంటున్నారు. కానీ పరిశుద్ధ కార్మికుల పొట్ట కొడుతున్నారని విషయం మరిచిపోతున్నారు. జీతం రాక కుటుంబాన్ని పోషించలేని వేతనం ఉద్యోగ భద్రత లేని ఉద్యోగం కనీసం ఇన్సూరెన్స్ కల్పించని ప్రభుత్వం సంవత్సరానికి ఒకసారి ఏ ప్రభుత్వం వచ్చినా ఒక ముఖ్యమంత్రి 30 రోజుల ప్రణాళిక అంటే మరొక ముఖ్యమంత్రి 99 రోజుల ప్రణాళిక అంటున్నారని, గ్రామాల్లో ఉన్న సర్పంచులు వార్డ్ మెంబర్లు ఎవరికి నచ్చినట్లు వారు మాట్లాడుతున్నారు. పరిశుద్ధ కార్మికులను ఈ సన్మాన కార్యక్రమం ప్రభుత్వం ఎందుకు తలపెట్టింది అంటే 17వ తారీకు రోజున చలో అసెంబ్లీ కార్యక్రమం ఉంది కనుక ఇలాంటి కార్యక్రమాలు చానెసక్యంగా తెలివితో అధికార పార్టీ పరిశుద్ధ కార్మికులను మభ్యపెట్టడానికే అని, ఆరు నెలల జీతం ఉన్నవారికి మూడు నెలల జీతం మూడు నెలల జీవితంలో ఉన్నవారికి ఒక్క నెల జీతం ఇచ్చి గ్రామపంచాయతీలు అయితే సర్పంచ్ సెక్రటరీ మంచివారైతే 300 జీతం కూడా క్లియర్ చేసినారు కొన్ని ప్రాంతాల్లో మాత్రమే అందుకని ఇది గమనించినటువంటి పరిశుద్ధ కార్మికులు అందరూ కూడా దయచేసి 17వ తారీకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పారిశుద్ధ కార్మికుల కోరారు .ఈకార్యక్రమంలోదమ్మన్నపేట అంజాగౌడ్ అధ్యక్షుడు బరిగెల బిక్షపతి కోశాధికారి సకులవ ఉపాధ్యక్షురాలు ఎల్లవ్వ, రాములు, బోదయ్య, రవి, నరసింహులు రాజనర్సు దేవయ్య ఎల్లవా తదితరులు పాల్గొన్నారు .

## పారిశుద్ధ కార్మికులకు వైద్య శిబిరం




**గంభీరావుపేట మార్చి 15 (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగ ంగా గంభీ రావుపేట మండలంలోని సముద్ర లింగాపూర్, మల్లు పల్లి, గజ సింగవరం, రాజేశ్వరరావు నగర్ కాలనీ తోపాటు వివిధ గ్రామ పంచాయతీ లో ఆదివారం రోజున పారిశుద్ధ కార్మికులకు మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పరిశుద్ధ కార్మికులకు బిపి, షుగరు, వివిధ రకాల టెస్టులు చేసి వారికి మందులు పంపిణీ చేశారు. వివిధ గ్రామపంచాయతీ సర్పంచులు పారిశుద్ధ కార్మికులకు శానిటైజరీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల ఎంపీ ఓ సుధాకర పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఉప సర్పంచ్ కాపరవేణి భాస్కర్, ఏఎన్ఎం రాణి, ఆశ వర్కర్ దేవలక్ష్మి, లావణ్య, స్వప్న జ్యోతి,సుమలత, వార్డు సభ్యులు శంకర్ దేవయ్య అంజయ్య రాములు శ్రీను పంతం లక్ష్మి ఆరుట్ల లక్ష్మి దొమ్మాట వెన్నెల, తో పాటు వైద్య సిబ్బందిపారిశుద్ధ కార్మికులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవం



**తంగళ్ళపల్లి మార్చి 15 (ప్రజాజ్యోతి)**
తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గడ్డమీది సావిత్రి - శ్రీనివాస్ గౌడ్ గృహప్రవేశం నిర్వహించగా ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయడం జరిగింది,అనంతరం లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలుపుతూ కెకె మహేందర్ రెడ్డి పంపించిన చిరు కానుక ప్రవీణ్ టోనీ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. లబ్ధిదారులు ప్రజా పాలన ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ జె (టోనీ),మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెళ్ళ నర్సింగం గౌడ్,మునిగేల రాజు,సారంపల్లి గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల లావణ్య- నర్సయ్య,ఉప సర్పంచ్ సిరిసిల్ల వంశీ,వార్డ్ మెంబర్ బుర్ర వినోద,గ్రామ పంచాయతీ కార్యదర్శి హరిత,ఏఎంసీ డైరెక్టర్ పొన్నాల పరశురాం,కొత్త రవి,కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షులు గుగ్గిళ్ళ భరత్ గౌడ్,గడ్డం మధుకర్,కుమారస్వామి,కిషన్,వినోద్,వినేష్ మరియు నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పత్తిపాకలో నిర్వహణ

**ధర్మారం,మార్చి15(ప్రజాజ్యోతి న్యూస్):** మండలంలోని పత్తిపాక గ్రామంలో ప్రజా-పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీఓ రమేష్ హాజరయ్యారు. ఎంపీఓ,గ్రామ సర్పంచ్ మందాల శ్రావణి హరీష్ సమక్షంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించి వారికి ఉపయోగపడే నిత్యవసర సరుకులను అందజేశారు. అలాగే కార్యక్రమంలో భాగంగా ఏఎన్ఎం,ఆశా వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బందికి హెల్త్ చెకప్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి--హరీష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి, తాళ్ళ కిరణ్ కుమార్,ఉప సర్పంచ్ పూసల మల్లేశం,వార్డ్ సభ్యులు గాజులముని,బుర్ర లాస్య,జోగుల లక్ష్మీ కొమురయ్యా,కర్నె నరేష్, ఏదుల్ల అంజయ్య,కంపెల్లి కొము రయ్య, రేషవేణి మహేష్,జిల్లాల కాంతా రాజు, ఏఎన్ఎం లక్ష్మీ,ఆశా వర్కర్లు జలజ,మమత,సరిత, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# బిజెపి శ్రేణులకు ధన్యవాదాలు కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు

**కరీంనగర్ టౌన్, మార్చి 15 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తలపెట్టిన కొండగట్టు అంజన్న ఆశీర్వాద యాత్ర కోసం భారీ ఎత్తున తరలివచ్చి ప్రోగ్రాంను విజయవంతం చేసిన కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ శ్రేణులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పార్లమెంట్ కన్వీనర్, కరీంనగర్ డివిజన్ కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్ రావు తెలిపారు..కరీంనగర్ మేయర్ పీఠం బిజెపి కి అప్పగిస్తే కొండగట్టు అంజన్న స్వామి దర్శనానికి కాలినడకన వచ్చి మొక్కులు చెల్లించుకుంటాననీ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రకటించారు. ఈ మేరకు శనివారం రోజున అంజన్న ఆశీర్వాద యాత్రను కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ తో కలిసి పాదయాత్ర చేసిన బీజేపీ నుండి ఎన్నికైన వార్డు సభ్యులు, ఉపసర్పంచులు, సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్ల లతో పాటు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బిజెపి రాష్ట్ర, జిల్లా , మండల నాయకులకు, కార్యకర్తలకు, వివిధ మోర్చా బాధ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.



# సెయింట్ జార్జ్ లో ఘనంగా గ్రాడ్యుయేట్ వేడుకలు.



**కరీంనగర్ టౌన్, మార్చి 15 (ప్రజాజ్యోతి )**

కరీంనగర్ కొత్తపల్లి లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల వేదికగా సెయింట్ జార్జ్ నినోస్ రేకుర్తి, విద్యానగర్, తీగలగుట్టపల్లి బ్రాంచుల యొక్క విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన వాసాల రమేష్ గారు(18వ డివిజన్ కార్పొరేటర్), వేముల కవిత చంద్రశేఖర్ గారు (17వ డివిజన్ కార్పొరేటర్), సెయింట్ జార్జ్, ప్యారడైజ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి, ప్రిన్సిపల్ ప్రియదర్శిని, ఇన్చార్జిలు సంగీత, సంధ్య,స్వప్న మొదటగా జ్యోతి ప్రజలను చేసి వేడుకలను ప్రారంభించారు.

తదుపరి చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక కాలంలో విద్యార్థుల ఎదుగుదలకు ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల సహకారం తప్పనిసరిగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లలని నిత్యం గమనిస్తూ ఉండాలని సూచించి కిండర్ గార్డెన్-2 విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.

## వేములవాడ శివాజీ భవన్ నిర్మాణానికి సంకల్పించడం అభినందనీయం విప్. ఆది. శ్రీనివాస్



వేములవాడ మార్చ్ 15 ప్రజా జ్యోతి. వేములవాడమున్సిపల్పరిధి,లోనిఅయ్యోరుపల్లె,సమీపంలో,శివాజీభవన్,నిర్మాణానికి,వేములవాడ,ఎమ్మెల్యే,ప్రభుత్వ,విప్,ఆది.శ్రీనివాస్ భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ54కులసంఘాలకు,భవన,నిర్మాణానికి,5 లక్షలరూపాయలు చొప్పున,కేటయించామని తెలిపారు. వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి, భీమేశ్వరస్వామి, బద్దిపోచమ్మ దర్శనానికివచ్చేభక్తులకు, నిత్నుదానంచేయాలన్న సంకల్పంతో,శివాజీభవన్నిర్మాణంచేపట్టడంఅభినందనీయమని,వేములవాడ,ఎమ్మెల్యే,ఆది.శ్రీనివాస్అన్నారు. ఈకార్యక్రమంలోమున్సిపల్చైర్మన్,ఫులకం. రాజు,వైస్,చైర్మన్,నరాల. శేఖర్,వేములవాడ,మార్కెట్, కమిటీచైర్మన్,రొండి.రాజు, ప్రజలుపాల్గొన్నారు.

## తాడికల్ యూత్ ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**శంకరపట్నం: మార్చి 15 (ప్రజా జ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ గ్రామంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ యూత్ క్రికెటర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు,ఈ క్రికెట్ మ్యాచ్ లో తాడికల్ గ్రామ యూత్ క్రీడాకారులు పాల్గొని ఉత్సాహం నింపారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రికెట్ మ్యాచ్ ద్వారా సోదరా భావంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని యూత్ క్రీడాకారులు అన్నారు. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు స్పాన్సర్ ద్వారా ట్రోఫీ తో పాటు ప్రథమ ద్వితీయ బహుమతులు స్పాన్సర్స్ మొలుగూరి శ్రీనివాస్, మేకల శ్రీకాంత్, భూతాల సంపత్, జోడు సతీష్, అందజేశారు.

## అంతరించిపోతున్నకుల,చేతి,వృత్తులతోఉపాధికరువైచితికిపోతున్న,బీసీల,బతుకుల బాగుకై,రేపటిబడ్జెట్లోపెద్దపీటవేయాలి.కొండ దేవయ్య పటేల్.



**వేములవాడ,మార్చ్,15:ప్రజాజ్యోతి.**

కనుమరుగౌతున్న కులవృత్తులు కూడు పెట్ట పోవడంతో,జీవనం అస్తవ్యస్తంగా మారి ఉర్లు విడిచి ఉపాధికైగల్ఫ్,బాటపడుచున్నారు. కులవృత్తులవారుదర్జాగాబ్రతకాలన్న, పూర్వవైభవంరావాలన్న కార్పొరేషన్లకునిధులుకేటాయించి ఆదరించాలి. వేములవాడరాజన్న దర్శనానికి విచ్చేసిన హైద్రాబాద్ నివాసి,రామ్ మోహన్ గౌడ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు,బీసీ సాధికారిత సంఘం,బీసీనేతలు,కొండ. దేవయ్య పటేల్, పొలాస. నరేందర్ ఇల్లందుల. వెంకటేష్ తదితరులు శాలువాలతో ఘనంగాసత్కరించి రాజన్నచిత్రపటాన్నిఅందజేశారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,కులాలవారికొరకు ఏర్పాటుచేయబడినకార్పొరేషన్లకు,ఫెడరేషన్లకు పాలక వర్గాలను నియమించి,నిధులనుకేటాయించి, బీసీ,ఎస్సీ,ఎస్టీ,విద్యార్థులయువకుల, మహిళల,సంక్షేమంముందుకు సాగేలా,ఉపాదికైగల్ఫ్,బాటపట్టేవారిని ,నిరోధించాలని,ప్రభుత్వాన్ని కోరారు.

ముద్దగౌని రామ్ మోహన్ గౌడ్ రాష్ట్రఉపాధ్యక్షులు బీసీసాధికారితసంఘంమాట్లాడుతూ,బి.సీలకు కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన ప్రతిఒక్కహామీనిపూర్తిస్థాయిల ోహామీలునెరవేర్చాలని,అందుకుగానురేపటి అసెంబ్లీబడ్జెట్లోసరిపడునిధులుకేటాయించాలని,ప్రభుత్వం రేపు అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్,పైనబీసీలు,పెట్టుకున్న, నమ్మకాన్ని,వమ్ముచేయవద్దని,ప్రభుత్వానికి,రామ్మోహన్,విజ్ఞప్తిచేశారు...సమావేశంలోఇల్లందుల. వెంకటేష్ పట్టణ,బీ.సీ,సాధికారితసంఘంప్రధానకార్యదర్శితోపాటుపలువురుబీసీనేతలు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా మట్టి తరలిస్తున్న టిప్పర్ల పై కేసు నమోదు

**వేములవాడ,మార్చ్,15:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండలానికి చెందిన పాత కొడుముంజ గ్రామం నుండి ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు.

వివరాలలోకి వెళితే పాత కోడి ముంజ గ్రామము నుండి సంబంధిత అధికారుల నుండి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా అట్టిని తరలిస్తున్న రెండు టిప్పర్లు టీఎస్02ఖా7028 డ్రైవర్ వడ్డె కృష్ణ, ఓనర్ చంద్రంపేట రమేష్, టీఎస్02ఖజ3653 డ్రైవర్ లకావత్ సాయి కుమార్, ఓనర్ లక్ష్మా రెడ్డి ల పై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సంబంధిత అధికారుల నుండి అనుమతి తీసుకోకుండా మట్టి గాని ఇసుక గాని అక్రమంగా తరలించినట్టయితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



# కరీంనగర్‌లో భారీ సైబర్ క్రైమ్ ముఠా గుట్టురట్టు

**ప్రధాన నిర్వాహకుడితో కలిపి 12 మంది అరెస్ట్**

**కరీంనగర్ క్రైం,మార్చి 15,ప్రజాజ్యోతి:** జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసులు చేపట్టిన "ఆపరేషన్ క్రాక్‌డౌన్"లో భారీ సైబర్ ముఠాను కరీంనగర్ ఆదివారం పోలీసులు అరెస్ట్ చేశారు.మ్యూల్ బ్యాంక్ ఖాతాలను సృష్టించి సైబర్ మోసాలకు ఉపయోగపడేలా సరఫరా చేస్తున్న ప్రధాన నిర్వాహకుడితో పాటు మొత్తం 12 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఆదివారం వివరాలను వెల్లడించారు.కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసు దర్యాప్తులో ఈ ముఠా వ్యవహారం వెలుగులోకి వచ్చింది.నిందితులు అమాయకుల పేర్లతో లేదా స్వయంగా వివిధ బ్యాంకుల్లో సేవింగ్స్, కరెంట్ ఖాతాలను తెరిపించి, వాటికి సంబంధించిన పాస్‌బుక్స్, ఏటీఎం కార్డులు, సిమ్ కార్డులను సైబర్ నేరగాళ్లకు విక్రయించేవారు.ఆ ఖాతాల ద్వారా మోసపోయిన బాధితుల డబ్బును చేతులు మారుస్తూ ఉపసంహరించుకునే విధంగా వ్యవహరించారని ఆయన తెలిపారు.ఈ కేసులో ముదుగంటి రాజేశ్వర్ రెడ్డి (22)ను ప్రధాన సూత్రధారిగా గుర్తించి,అతనితో పాటు మరో 11 మంది నందగిరి సాయి వర్ధన్ (22), కిసాన్‌నగర్, కాళిదాస్ కౌశిక్ (23), ధోబీవాడ, ములంకుల రాజ్‌కుమార్ (23), కట్టరంపూర్,బండి సాయి కృష్ణ (26), కన్నాపూర్ (శంకరపట్నం మండలం),అడవెల్లి సాయి కార్తిక్ (23), విద్యానగర్,మీర్ జామీ ఉద్దీన్ (22),స్వరణ్ స్ట్రీట్,మహమ్మద్ జవాద్ ఖాన్ (23), స్వరణ్ స్ట్రీట్,సర్దార్ దల్జీత్ సింగ్ (23),కోతిరాంపూర్,పల్లెర్ల అజయ్ (24),వెంకట్రావుపల్లి (రామడుగు మండలం),నిర్మల్ల శివ (23),మారుతినగర్,దిద్దీ సాయి చరణ్ (22),రుక్మాపూర్ (చొప్పదండి మండలం)లను పోలీసులు అరెస్ట్ చేశారు.వీరంతా కరీంనగర్ నగరం,పరిసర ప్రాంతాలకు చెందిన వారేనని సీపీ పేర్కొన్నారు.పోలీసుల దర్యాప్తులో ఈ ముఠా సభ్యులు కేవలం ఒక కేసులోనే కాకుండా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని పలు సైబర్ కేసుల్లో కూడా ప్రమేయం ఉన్నట్లు తేలిందన్నారు,ముఖ్యంగా కరీంనగర్ టూ టౌన్,వన్ టౌన్ పోలీస్ స్టేషన్లలో నమోదైన మొత్తం తొమ్మిది కేసుల్లో వీరి పాత్ర ఉన్నట్లు




గుర్తించామని తెలిపారు,నిందితుల వద్ద నుండి బ్యాంక్ కిట్లు,కీలక పత్రాలు,ఇతర సాక్ష్యాలను స్వాధీనం చేసుకుని వారిని కోర్టులో హాజరుపరిచినట్లు ఆయన తెలిపారు. ఈ వ్యవహారంపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఈ ముఠాను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఏసీపీ వెంకటస్వామి,ఇన్స్పెక్టర్ సృజన్ రెడ్డి,ఎస్సైలు శ్రీనాథ్, పోచయ్య, సైబర్ క్రైమ్ ఎస్సై అనిల్ తదితర పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.ఇతరుల కోసం బ్యాంక్ ఖాతాలు తెరవడం, ఏటీఎం కార్డులు లేదా సిమ్ కార్డులను తెలియని వ్యక్తులకు ఇవ్వడం చట్టరీత్యా నేరమని,ఇలా చేయడం వల్ల సైబర్ నేరాల్లో భాగస్వాములు కావాల్సి వస్తుందని సీపీ హెచ్చరించారు.

## పల్లె ప్రగతి ప్రణాళికలో పారిశుధ్య కార్మికులకు



ఎల్లారెడ్డిపేట 15 (ప్రజాజ్యోతి) ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం రోజు పల్లె ప్రగతి ప్రణాళికలో లో భాగంగా పారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి సబ్బులు, కొబ్బరి నూనె డబ్బాలు ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందే సుభాష్ ఉపసర్పంచి జజ్జరి దేవేందర్ వార్డు మెంబర్లు, సెక్రటరీ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడఐదోవార్డుకౌన్సిలర్,వాసల.లావణ్య,శ్రీనివాస్,కుసన్మాన ంచేసిన,పట్టణ,ఆర్ఏం.పి,సంఘము.అధ్యక్షులు,నరేందర్



**వేములవాడ,మార్చ్,15:ప్రజాజ్యోతి.**
వేములవాడ పట్టణం లోని ఆర్. ఏం. పి. సంఘము, ఆధ్వర్యంలో, వేములవాడ, 5వార్డ్ కౌన్సిలర్, వాసల. లావణ్య, శ్రీనివాస్, ను ఘనముగా సన్మానం చేశారు.
ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగుల.నరేందర్ మరియు జిల్లా నాయకులు,ఇల్లందుల.వెంకటేష్, లక్ష్మణరావు,రామస్వామి, రవీందర్,నరసయ్య,మునీందర్, ఆంజనేయులు,సుధాకర్,తదితరులుపాల్గొన్నారు.

## ఖిలావనపర్తి గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికులకు సన్మానం



**ధర్మారం,మార్చి15(ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని ఖిలావనపర్తి గ్రామపంచాయతీలో ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మోతె కనకయ్య పారిశుధ్య కార్మికులకు శాలువాలు కప్పి సత్కరించి,వారి భద్రత కోసం పీపీఈ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోతె కనకయ్య మాట్లాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. వారి ఆరోగ్య రక్షణ గ్రామపంచాయతీ పాలకమండలి బాధ్యతగా భావించి,ముందుచూపుతో వారికి ఇన్సూరెన్స్ పాలసీ కూడా తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోతె కావ్య వెంకటస్వామి,వార్డు సభ్యులు రేగుల హరీష్,తోడేటి సాగర్, సాగంటి కుమార్,జెంగిలి లక్ష్మణ్,తొట్ల అనిల్,జెంగిలి గట్టుస్వామి,గ్రామపంచాయతీ కార్యదర్శి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ..



**కరీంనగర్ టౌన్, మార్చి 15 (ప్రజాజ్యోతి )**
తెలుగు నూతన సంవత్సరం 2026 ఉగాది క్యాలెండర్ ను ఆదివారం రోజున కరీంనగర్లో మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కరీంనగర్ విభాగ్ ప్రముక్ ఇప్ప లచ్చన్న మాట్లాడారు. సనాతన ధర్మములో ఈ క్యాలెండర్ కు మహోన్నతమైన ఉందని, ఆంగ్ల సంవత్సరం జనవరి నుండి కాకుండా ఉగాది నుండే నూతన సంవత్సర వ్యవహారాలు జరుగుతాయని తెలిపారు. ఈ క్యాలెండర్ ను కరీంనగర్ మేయర్ చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండ రమణారెడ్డి, జిల్లా ధర్మవరం నిధి ప్రముఖ లంబు సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ కే ప్రభాకర్ , ఫుల్ టైమర్ శంకర్ , నరసయ్య , లక్ష్మీరాజ్యంతదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్ల గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్, ఉపసర్పంచ్ రాజుకు ఘన సన్మానం



**ముస్తాబాద్, మార్చ్ 15 ( ప్రజా జ్యోతి ):** గంబీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో ఇటీవల సర్పంచ్‌గా గెలుపొందిన నక్క ప్రశాంత్ మరియు ఉపసర్పంచ్‌గా ఎన్నికైన రాజు ని ఆదివారం రోజు ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు మరియు నాయకులు వారికి శుభాకాంక్షలు తెలియజేసి, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల యువ నాయకులు వంగూరి దిలీప్, కోడూరి మనీష్ పాల్గొని నూతన సర్పంచ్ నక్క ప్రశాంత్ మరియు ఉపసర్పంచ్ రాజు కి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ ప్రజల సహకారంతో ముచ్చర్ల గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పన్నూర్ గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మానం

**- మెడికల్ టెస్టులు నిర్వహణ**



**రామగిరి, మార్చి 15 (ప్రజాజ్యోతి) :** ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పన్నూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ సిబ్బందికి సన్మాన కార్యక్రమంతో పాటు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ చిందం మహేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది సేవలను గుర్తించి వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బందికి మెడికల్ టెస్టులు నిర్వహించి, పరీక్షల ఫలితాల ఆధారంగా అవసరమైన మందులను అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల పంచాయతీ అధికారి సమ్మిరెడ్డి హాజరై సిబ్బంది ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్తులకు సేవలందించే సిబ్బంది ఆరోగ్యంగా ఉండటం అత్యంత ముఖ్యమని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శారద, ఆశా వర్కర్లు శిరీష, సుమలతతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఇతరులు పాల్గొన్నారు.

## యాబై కిలోల బియ్యం వితరణ



**కొనరావుపేట,మార్చి.15(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన మొగిలిపాలెం రాజేషశీ, ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి కోనరావుపేట మండల కుమ్మర సంఘం అధ్యక్షులు వంగపల్లి పరశురాములు, వారి కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యం అందజేశారు. ఇందులో వంగపల్లి రాము, మొగిలిపాలెం బాబు, కొమురయ్య ,వంగపల్లి దేవరాజు, లింగం ,కుమ్మర సంఘ సభ్యులు ఉన్నారు.

## సెస్ కార్మికులు చేపట్టిన 72 గంటల విధులు బహిష్కరిస్తు సంఘీభావం ప్రకటించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు, టీజి యూఈఈయూ కమిటీ**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి 15 (ప్రజా జ్యోతి )** తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని అసిస్టెంట్ హెల్పర్లు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చేపట్టిన 72 గంటల దీక్షకు మద్దతు తెలిపిన వారికి రాజన్న సిరిసిల్ల జిల్లా సిఐటియు టీజీ యూఈ ఈయూ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో ప్రాణాలను పణంగా పెట్టి సెస్ లో విధులు నిర్వహించడం జరిగిందన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువుల దృష్ట్యా , కుటుంబ పోషణ చాలీచాలని వేతనాలతో భారంగా మారిందని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో 72 గంటల వీధుల బహిష్కరణ చేపట్టడం జరిగిందన్నారు. ఇట్టి వీధుల బహిష్కరణకు అసిస్టెంట్ హెల్పర్ల పది డిమాండ్లకు గాని 6 డిమాండ్లు పరిష్కరిస్తానని ఎం ఓ యు అగ్రిమెంట్ చేసి మిగతా నాలుగు సమస్యలు కూడా త్వరలోనే పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఇచ్చి 72 గంటల వీధుల బహిష్కరణకు సంఘీభావం తెలిపిన నీపీడీసీల్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు, జగిత్యాల జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు, ఎస్పీడీసీఎల్ సిద్దిపేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆర్ఎంపి పౌల్ట్రీ ఫామ్ అసోసియేషన్ సర్పంచ్లకు, సేస్ గ్రామ ప్రతినిధులకు, ఐద్వా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు, జిల్లా ఎల్ఐసి అసోసియేషన్ కు, ప్రింట్ ు ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు, సిఐటియుకమిటీ కి, మరియు ఇతర సంఘాల నాయకులకు, అసిస్టెంట్ హెల్పేర్ల దీక్షకు సంఘీభావం తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్నాల అనిల్ కుమార్ నర్రా శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర మల్లేశం టీ అనిల్ కుమార్, ఎర్ర శ్రీనివాస్, పిట్టల మల్లేష్, కిషన్, దోర్నాల అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో ఘనంగా కాన్షీరామ్ జయంతి వేడుకలు

ధర్మారం,మార్చి15(ప్రజాజ్యోతి న్యూస్):మండలంలోని కొత్తూరు గ్రామంలో బహుజన రాజ్యాధికార యోధుడు,బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యవార్ కాన్షీరామ్ జయంతి వేడుకలను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నెరువట్ల రాజయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక మాదిగ కమ్యూనిటీ హాల్ లో కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూక్య సంగీత ల్లయ్య,సంఘం కోశాధికారి నెరువట్ల మధు,ఉప కోశాధికారి నెరువట్ల దుర్గయ్య,మాజీ అధ్యక్షులు నెరువట్ల రమేష్,నెరువట్ల నర్సయ్య,నెరువట్ల చంద్రయ్య,నెరువట్ల నర్సయ్య,నెరువట్ల ఓదయ్య,పులకొల్ల లింగయ్య, చొప్పదండి పవన్,పులిపాక దుర్గయ్య,లింగంపెల్లి రమేష్, కల్వల మల్లయ్య,నెరువట్ల పెద్ద స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు స్పష్టత ఇవ్వాలి

**బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్**



**కరీంనగర్ టౌన్, మార్చి 15( ప్రజాజ్యోతి )** ఎమ్మెల్యే సామెల్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు సమర్థిస్తున్నారా లేదా అన్న విషయంపై స్పష్టత ఇవ్వాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నియామకాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అభినందన సభలో వేద పండితులు ఆశీర్వచనం ఇస్తుండగా ఎమ్మెల్యే సామెల్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆయన ఆరోపించారు. ఆ వ్యాఖ్యలను ఖండించాల్సింది పోయి కవ్వంపల్లి సత్యనారాయణ బీజేపీ మరియు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌పై వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు.బీజేపీని బ్రాహ్మణ పార్టీగా, దళిత వ్యతిరేక పార్టీగా పేర్కొంటూ కవ్వంపల్లి సత్యనారాయణ వ్యాఖ్యలు చేయడం తగదని సోమిడి వేణు ప్రసాద్ మండిపడ్డారు. దళితులకు గౌరవం ఇచ్చిన చరిత్ర బీజేపీదేనని, రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్‌కు గౌరవం ఇచ్చిన పార్టీ కూడా బీ జే పీ యే ం న ని పేర్కొన్నారు.దేశంలో అన్ని కులాలు, మతాలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వడం వల్లే బీజేపీ ప్రజాభిమానాన్ని పొందుతోందని, అదే కారణంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్టీ మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించడం కాంగ్రెస్ పార్టీ స్వభావమని ఆయన విమర్శించారు.హిందూ సనాతన ధర్మం, వేద పండితులపై చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే సామెల్ వ్యాఖ్యలను కాంగ్రెస్ సమర్థిస్తుందా లేదా అన్నదానిపై స్పష్టత ఇవ్వాలని కోరారు.

ఈ సమావేశంలో కార్పొరేటర్లు పొన్నం మండన్నా, మాసం గణేష్, మ్యాకల వెంకటేష్, జాడి బాలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గట్టు మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం



**ఇల్లందకుంట, మార్చి 15 (ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలం మల్లన్నపల్లి -- రాచపల్లి గ్రామాల పరిధిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం సంప్రదాయబద్ధంగా నిర్వహించిన మల్లన్న పట్నాలు, కళ్యాణ మహోత్సవం, అగ్నిగుండాల కార్యక్రమాలు అత్యంత వైభవంగా సాగాయి. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ మహోత్సవాలకు ఈసారి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ఈ వేడుకలకు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి విచ్చేసిన ఆయనకు మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, ఆలయ ఒగ్గు పూజారులు, గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికారు. పూర్ణకుంభంతో ఆహ్వానించి శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. గ్రామ మహిళలు హారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ పూజారులు వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ బాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణోత్సవాన్ని భక్తి భావంతో తిలకించారు.

అలాగే మల్లన్న పట్నాల కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఒగ్గు పూజారులు సంప్రదాయ వేషధారణలో మల్లన్న స్వామి మహిమలను వివరిస్తూ గాన కార్యక్రమాలు నిర్వహించారు. మల్లన్న చరిత్ర, మహిమలను వివరించే ఒగ్గు కథలు వినిపించడంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు. తెలంగాణ ప్రాంతంలో మల్లన్న పట్నాలు ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉండగా, ఈ ప్రాంతంలో ఈ సంప్రదాయం ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతోంది.

ఈ సందర్భంగా నిర్వహించిన అగ్నిగుండాల కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. భక్తులు తమ మొక్కులు తీర్చుకునేందుకు అగ్నిగుండాల్లో నడుచుకుంటూ స్వామివారిపై తమ భక్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. అగ్నిగుండాల కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ప్రశాంతంగా జరిగింది.



ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ మల్లన్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు మల్లన్న పట్నాలు ప్రతీకగా నిలుస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామాల్లో ఐక్యతను పెంపొందించడమే కాకుండా ప్రజల్లో భక్తి భావాన్ని మరింత బలపరుస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని దేవాలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ దేవాలయ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని, భక్తులకు అవసరమైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు.

భారీగా భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు తాగునీరు, అన్నప్రసాదం, కూర్చునే సౌకర్యాలు కల్పించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు గ్రామ యువకులు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతను కూడా ప్రత్యేకంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, ఆలయ ఒగ్గు పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగి భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది

## పేద ప్రజల రాజ్యాధికారమే కాన్షీరామ్ కు నివాళి ప్రో. గాలి వినోద్ కుమార్.



**శంకరపట్నం మార్చి 15 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో మన్యశ్రీ కాన్షీరాం 92వ జయంతి వేడుకలు.

బీసీ ఎస్సీ ల ఐక్యతతో రాజ్యాధికారం సాధిస్తాం.

– బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్.

బహుజన రాజ్యాధికార ప్రదాత మన్యశ్రీ కాన్షీరాం 92వ జయంతి సందర్భంగా ఈ రోజు శంకరపట్నం మండల కేంద్రంలో బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ అధ్యక్షతన బహుజన రాజ్యాధికార సదస్సు కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఉస్మానియా విశ్వ విద్యాలయ ప్రొపేసర్ డా. గాలి వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరైనారు, ఈ సందర్భంగా గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో పేద ప్రజల రాజ్యాధికారమే కాన్షీరామ్ కు నివాళి అని అన్నారు, దాని సాధన కోసం గ్రామ గ్రామాన బీసీ, ఎస్సీ లను ఐక్యం చేస్తామని అన్నారు, ఈ దేశ పేద ప్రజల అభిర్వృద్ధి కోసం కాన్షీరామ్ చేసిన త్యాగం ఎంతో గొప్పదని వివరించారు.

ఈ సందర్భంగా జక్కని సంజయ్ మాట్లాడుతూ బీసీ ఎస్సీల ఐక్యతతో పోరాడకపోతే ఎన్నో నష్టాలను ఎదుర్కొంటున్నామని, బీసీ ఎస్సీలు కలిస్తే జనాభాలో 90 శాతం మంది అవుతారని ఆ ఐక్యత ద్వారా అనేక హక్కుల్ని సాధించగలమని వివరించారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని నూతన సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం చేశారు

ఈ కార్యక్రమంలో నాయకులు చాపర్తి కుమార్ గాద్గే, లింగంపల్లి మధుకర్, బొంగోని అభిలాష్ గౌడ్, గొట్టే అర్జున్, అన్ని గ్రామాల సర్పంచ్ లు, వార్డు సభ్యులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పాండవుల గుట్టపై. అష్టోత్తర. శత కుండా .సహిత శత్రు ద్ర. మహాయాగం.

**ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు.**

**కాల్వశ్రీరాంపూర్ మార్చి 15 (ప్రజా జ్యోతి)**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని. పాండవుల గుట్టపై గల .శ్రీ జగత్ మహామునేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అష్టోత్తర .శత కుండా .సహిత శతు రుద్ర మహా యాగం. కార్యక్రమాన్ని ఆదివారం రోజున నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుతోపాటు. మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ పలువురితో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు .వీరిని ఆశ్రమ పీఠాధిపతి బసవత్తుల రాజమౌళి చారి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లంక సదయ్య. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేన సదయ్య .వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి .వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు. కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష్ణ .సర్పంచులు బంగారు రమేష్ .జిన్న రామచంద్రారెడ్డి . అ రేల్లి.రమేష్ .ఉప సర్పంచ్ గోలి సుధాకర్ .కాంగ్రెస్ పార్టీ నాయకులు .తదితరులు పాల్గొన్నారు.



# దేవుని పేరుతో బీజేపీ రాజకీయం



**కరీంనగర్ బ్యూరో,మార్చి 15 (ప్రజాజ్యోతి)** ప్రజల సమస్యలను పక్కనబెట్టి దేవుని పేరుతో రాజకీయ లబ్ది పొందడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని పీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం విమర్శించారు. ఆదివారం కరీంనగర్ ఆర్అండ్‌బి అతిథి గృహంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

దేశ ప్రధాని నుంచి కరీంనగర్ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వరకు రాముడు, హనుమంతుడు పేర్లు తప్ప ప్రజల సమస్యలపై మాట్లాడటం లేదని ఆయన విమర్శించారు. బీజేపీ నాయకులు దేవుడి పేరుతో రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇటీవల కొండగట్టు యాత్ర సందర్భంగా జరిగిన తేనెటీగల దాడిని ప్రస్తావిస్తూ, దేవుని పేరుతో రాజకీయాలు చేయడాన్ని అంజన్న స్వామి కూడా ఆమోదించలేదని వ్యాఖ్యానించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఏర్పడకముందే ప్రజలు దేవుళ్లను ఆరాధిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయోధ్యలో నిర్మించిన రామాలయం విషయంలో కూడా బీజేపీ రాజకీయాలు చేసిందని ఆరోపించారు.

అలాగే గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా విస్తరించిందని గజ్జల కాంతం ఆరోపించారు. యువతను డ్రగ్స్‌కు బానిసలుగా మార్చి, ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా చేయడానికి వేల కోట్ల రూపాయల డ్రగ్స్ దందా నడిచిందని విమర్శించారు. రాష్ట్రంలో డ్రగ్స్ సమస్యకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని అన్నారు.

లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు మళ్లీ సీబీఐ నోటీసులు రావడం వెనుక బీఆర్ఎస్ నేతల అంతర్గత విభేదాలే కారణమని ఆయన ఆరోపించారు. కేటీఆర్, హరీష్ రావులే కవితను ఆ కేసులో ఇరికించారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు నిరాధారమని గజ్జల కాంతం అన్నారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారికి మెరుగైన స్థలం, వసతులు కల్పించే చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సముద్రాల అజయ్, ఎర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో అంతర్రాష్ట్ర కరాటే చాంపియన్‌షిప్ పోటీలు

**కరీంనగర్ బ్యూరో, మార్చి 15( ప్రజాజ్యోతి )** కొత్తపల్లి ప్రాంతంలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో తెలంగాణ అంతర్రాష్ట్ర కరాటే చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి హుజరాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి, కరాటే ఇన్‌స్పెక్టర్ వసంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ కరాటే ఆత్మరక్షణకు అత్యంత ఉపయోగకరమైన క్రీడగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణ, ధైర్యం, పోరాట స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు.

జపాన్, చైనా వంటి దేశాల్లో కరాటేకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. కరాటే సాధన ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత పెరుగుతాయని అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగుతున్నారని అభినందించారు. డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ పోటీలలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన సుమారు 450 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొన్నారు. విజేతలకు బంగారు, రజత, కాంస్య పతకాలు ప్రదానం



చేశారు. పోటీలకు హాజరైన క్రీడాకారులకు అల్ఫోర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కోచ్‌లు, మేనేజర్లు, న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు.

## తెలంగాణ లో బహుజన రాజ్యం సాధించినపుడే మాన్యవర్ కాన్షిరామ్ గారికి నిజమైన నివాళి

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి మార్చి 15 (ప్రజాజ్యోతి)** తెలంగాణలోబహుజనరాజ్యం సాధించినపుడే మాన్యవర్ కాన్షిరామ్ గారికి నిజమైననివాళి అని బీఎస్పీ కేంద్రీయ రాష్ట్ర కో ఆర్డినేటర్ బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ అన్నారు. ఈ రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో జోన్ స్థాయి లోజరిగిన మాన్యవర్ కాన్షిరామ్ గారి 92 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన బహుజన రాజ్యాధికార సంకల్ప సభ కి చీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం తో కలిసి అయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు. మాన్యవర్ కాన్షిరామ్ గారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారత దేశం లో అణగారిన కులాలకు రాజకీయ కాంక్ష ను రగిలించి మన మహాపురుషులైన మహాత్మా పూలే సాహుమహారాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్ లు ప్రారంభించిన సామజిక పరివార్తన ఉద్యమాన్ని కొనసాగించేందుకు అయన తన సర్వస్వం దారబోసి బహుజన ఉద్యమాన్ని నిర్మించి బహుజనులకు రాజకీయ అధికారాన్ని అందించిన గొప్ప మహానుభావుడు మాన్యవర్ కాన్షిరామ్. ఉత్తర ప్రదేశ్ లో బీఎస్పీ ని అధికారం లోకి తీసుకవచ్చి బెహన్ జీ మాయావతి గారిని 3 సార్లు ముఖ్యమంత్రి ని చేసాడని బహుజన కులాలకు రాజకీయ చైతన్యం ను రాజకీయ కాంక్ష ను రగిలించేందుకు ఓట్లు మావి సీట్లు మీవా ఎవరి జనాభా ఎంతో వారికీ అంతా వాటా అని చెప్పి అక్కడ అమ్ముడు పోయే సమాజాన్ని అమ్ముడు పోనీ సమాజం గా మార్చి రాజ్యాధికారం సాధించిన గొప్ప మహనీయుడు అని కొనియాడారు. ఇప్పుడు దేశం లో కాంగ్రెస్ బీజేపీ లు బహుజనుల బ్రతుకులను నాశనం చేస్తున్నాయి అని అన్నారు. అందుకే 78 సంవత్సరాల నుండి మన బ్రతుకులు మారకపోవడానికి కాంగ్రెస్ బీజేపీ పార్టీ లే అని అన్నారు. తెలంగాణ లో బహుజన ఉద్యమాన్ని బలోపేతం చేసి రాజ్యాధికారం సాధించినపుడే అయన ఆశయాలు నెరవేరుతాయి అని అన్నారు. ఈ బహిరంగ సభ లో చీఫ్ జోన్ ఇంచార్జ్



అడ్వకేట్ నిషాని రామచంద్రం, సభాధ్యక్షులు జోన్ ఇంచార్జ్ ఎనగందుల వెంకన్న, మాతంగి అశోక్, నీరడి ఈశ్వర్ కళ్ళేపెల్లి రాజేందర్,దొడ్డే సమ్మయ్య, పల్లె ప్రశాంత్ గౌడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కొమ్మట అశోక్, అన్ని జిల్లా ల ఇంచార్జ్ లు అధ్యక్షులు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి మహేష్ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి ఎడ్ల అరుణ్ కుమార్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోమ్మాట వేణు కట్కూరి నాగరాజు వివిధ అసెంబ్లీ ల కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్



**వేములవాడ,మార్చ్,15:ప్రజాజ్యోతి.**
వేములవాడ,రూరల్,మండలంలోని,బొల్లారం,బలరాజ్,పల్లి,గ్రామాల్లోనిర్వహించినఇందిరమ్మ, ఇల్లుగృహ,ప్రవేశ మహోత్సవంలో రాష్ట్రప్రభుత్వ,విప్,ఆది.శ్రీనివాస్,పాల్గొని,లబ్ధిదారులకుశుభాకాంక్షలుతెలిపారు.అనంతరంవారికినూతనవస్త్రాలుఅందజేశారు.ఈకార్యక్రమంలో,కాంగ్రెస్నాయకులు,ప్రజలు,పాల్గొన్నారు.ఇందిరమ్మ,ఇండ్లలబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.

## పార్టీలకు అతీతంగా ఊరికి సేవ చేస్తా: ముత్యాల స్వామి



(గొల్లపెల్లి మర్చి 14 ప్రజాజ్యోతి)గొల్లపెల్లి మండలం మల్లన్నపేట్ ఊరి ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని ఉపసర్పంచి ముత్యాల స్వామి తెలిపారు గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ కృషి చేస్తానని ఆయన అన్నారు గ్రామ ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు తీసుకెళ్తామని ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు ప్రజలకు అవసరమైన సేవలు అందించడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఉపసర్పంచి ముత్యాల స్వామి పేర్కొన్నారుగ్రామ ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన కోరారు అలాగే స్కూల్ పిల్లలు కూడా మంచి చదువులు చదివి ఊరుకు పేరు తేవాలని ఆయన కోరారు మీరు మంచి చదువులు చదివి పైకి ఎదగాలనే నా ఆశ తప్ప వేరే ఉద్దేశం కాదు మీరు ఈ పదోవ తరగతి పరీక్ష పేపర్ మంచిగా రాసి జిల్లా టాపర్గా లేదా మండల్ టాపర్గా నిలిస్తే మన మల్లన్న పేట గ్రామానికి పేరు వస్తుందన్న ఒకే ఒక ఆశ మిమ్ములను చూసి తోటి విద్యార్థులు కూడా మంచి చదువులు చదవాలని భావన వారి దృష్టికి వస్తుంది అని తెలిపారు

## గ్రామ పంచాయతీ సిబ్బందికి సన్మానం

**కొడిమ్యాల, మార్చి15,(ప్రజాజ్యోతి):**
ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికల 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా మండలంలోని నాచుపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడ్డెల్లి నాగమణి మాట్లాడుతూ ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికల అమలులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయడంలో పంచాయతీ సిబ్బంది కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇరికి మమత, వార్డు సభ్యులు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



# పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులు

### .. మున్సిపల్ ఛైర్మెన్ కట్కం రవీందర్

**రాయికల్, మార్చి 15 (ప్రజా జ్యోతి)**
పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని మున్సిపల్ ఛైర్మెన్ కట్కం రవీందర్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఆదివారం రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ ప్రాంతంలో రోడ్లు శుభ్రపరచి ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వ్యక్తిగత రక్షణ పరికరాలు పంపిణీ చేసి,ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్న పారిశుద్ధ్య సిబ్బందికి ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగం చేసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులు పట్టణ స్వచ్ఛత కోసం నిరంతరం శ్రమిస్తున్నారని, వారి ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పని ప్రదేశంలో పారిశుద్ధ్య కార్మికులకు భౌతిక గాయాలు, ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా అందించిన "వ్యక్తిగత రక్షణ పరికరాలు" భద్రత కల్పిస్తాయని వాటిని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు,వైస్ ఛైర్మన్ తురగ సౌజన్య,కౌన్సిలర్ పుర్రె శ్రీధర్,రాకేష్,వైద్యులు డాక్టర్ అనిల్,మేనేజర్ వెంకటి,నాయకులు తురగ శ్రీధర్,మచ్చ శేఖర్,తోపారపు సురేష్,వేముల రాము, వార్డు అధికారులు ప్రత్యూష, వైద్య సిబ్బంది సంతోష్,రమ,వరలక్ష్మి, మెప్మా సిబ్బంది ,పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య సిబ్బందికి ఘన సన్మానం



**మేడిపల్లి,మార్చి15 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కాచారం గ్రామంలో పారిశుద్ధ్య సిబ్బందిని గ్రామపంచాయతీ పాలకవర్గం శాలువాలతో ఘనంగా సన్మానించింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ గ్రామంలో తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి సేకరించడం, డ్రైనేజీలను శుభ్రపరచడం ద్వారా గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో పారిశుద్ధ్య సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. వారి సేవలకు గుర్తింపుగా సన్మానం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ హైమావతి--సురేష్, ఉపసర్పంచ్ దేశెట్టి రాజేందర్, కాంగ్రెస్ నాయకులు పానుగంటి రాజేష్, వార్డ్ సభ్యులు రవి, గ్రామ కార్యదర్శి వాజిద్, పారిశుద్ధ్య సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సానిటేషన్ సిబ్బందికి సేఫ్టీ కిట్స్, పిపిఇ కిట్స్ పంపిణీ



**మెట్‌పల్లి,మార్చి 15 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి మున్సిపాలిటీలో సానిటేషన్ సిబ్బందికి ఆరోగ్య భద్రత కోసం సేఫ్టీ కిట్స్, సేఫ్టీ ఎక్విప్మెంట్స్, పిపిఇ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కిట్స్‌ను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి సానిటేషన్ సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య భద్రత దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేకంగా సేఫ్టీ కిట్స్, పిపిఇ కిట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. సానిటేషన్ పనుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్షణ చర్యలు, డ్రైనేజ్ పనుల్లో ఉపయోగించే పరికరాల వినియోగం గురించి సిబ్బందికి అవగాహన కల్పించినట్లు చెప్పారు.మున్సిపాలిటీ అందిస్తున్న పరికరాలను జాగ్రత్తగా ఉపయోగించడంతో పాటు భద్రపరుచుకోవాలని సిబ్బందికి సూచించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నరేష్, నిజాం మరియు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కవిసమ్మేళనం ఘనంగా నిర్వహణ

**మెట్ పల్లి, మార్చి 15 (ప్రజా జ్యోతి):**
కవిసమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన మెట్పల్లి మున్సిపల్ ఛైర్మన్ మైలారం లింబాద్రి ఉగాది పండుగ విశిష్టతను వివరించినారు . కొత్త సంవత్సరం పట్టణ ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు, ఐశ్వర్యం నిండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సుమారు 50 మంది కవులు పాల్గొని తమ కవితలను వినిపించి సభను అలరించారు.ఈ సందర్భంగా కుమారి రవళి తన శాస్త్రీయ నృత్య ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో బెజ్జారపు మురళి , కౌన్సిలర్ మాసుల ప్రవీణ్ కుమార్ ,బొడ్ల నగేష్ , జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు నంబి రాజేంద్ర శర్మ , ప్రధాన కార్యదర్శి మర్రి భాస్కర్ , మాడిశెట్టి భూలక్ష్మి , కట్కం కవిత, గుంటుక అశోక్ , పెండెం శివానందం , సొప్పరి శ్రీనివాస్ ,గుర్రాల మాధవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన..



**మెట్‌పల్లి, మార్చి 15(ప్రజా జ్యోతి):**
మెట్‌పల్లి మండలం సత్తక్కపల్లెలో ప్రతిమ ఆసుపత్రి సహకారంతో ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి ప్రారంభించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు కొనసాగిన ఈ వైద్య శిబిరంలో 153 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 32 మందిని శస్త్రచికిత్సలకు ఎంపిక చేసి, ఆసుపత్రికి ప్రత్యేక వాహనం ద్వారా తీసుకెళ్లనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో పరీక్షలు నిర్వహించి రోగులందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రతిమ ఫౌండేషన్ మారుమూల గ్రామాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు మరెన్నో ఏర్పాటు చేసి సేవలందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి, ఎర్రాపూర్ సర్పంచ్ రచన హరీష్, ఆశ వర్కర్లు, ప్రతిమ మార్కెటింగ్ అలీ, శ్రీకాంత్, ఫౌండేషన్ విజయ, దొరసాని తదితరులు పాల్గొన్నారు.

# కేశవపట్నంలో పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం



**శంకరపట్నం: మార్చ్ 15 (ప్రజాజ్యోతి)** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కేశవపట్నం గ్రామంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా గ్రామ పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్లకు ఆదివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కేశవపట్నం సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శంకరపట్నం మండల పరిషత్ అధికారి కే. ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రత పరిరక్షణలో పరిశుద్ధ కార్మికుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పరిశుద్ధ కార్మికుల సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను గ్రామస్థుల సహకారంతో విజయవంతం చేస్తామని తెలిపారు. గ్రామంలో పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణకు పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.

తదనంతరం ప్రభుత్వ వైద్యాధికారి డా. గొట్టే శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పరిశుద్ధ కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి ఆరోగ్య సంరక్షణ, ఆహారపు అలవాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహమ్మద్ మెయిన్, శ్రీనివాస్, పోచయ్య, రజిత, విజయ, వనిత, సాత్విక, పంచాయతీ కార్యదర్శి దురిశెట్టి నర్సయ్య, మెడికల్ సూపర్వైజర్ సీహెచ్ అనిల్ కుమార్, ఏఎన్ఎం శ్రీవాణి, ఆశా కార్యకర్తలు సుజాత, కోమల, అంగన్వాడీ టీచర్ ఆరేపల్లి సుమలత, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఘనంగా కాన్షీరామ్ 92వ జయంతి వేడుకలు



**చొప్పదండి, మార్చి 15 (ప్రజాజ్యోతి):** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం కాన్షీరామ్ 92వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్, వైస్ చైర్పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య హాజరై మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీల ఐక్యత కోసం బహుజన నేత కాన్సిరాం ఎంతో పాటుపడ్డారని అన్నారు. రాజకీయ యుద్ధమే బహుజన విముక్తికి మార్గమని కాన్షీరాం విశ్వసించారని చెప్పారు. కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ వడ్లూరి అనూష – శ్యామ్ సుందర్, 9వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాజేందర్ రెడ్డి, సంఘం మండల అధ్యక్షులు కడారి గంగరాజు, మండల ప్రధాన కార్యదర్శి కళ్లేపెల్లి అరవింద్, ఉద్యోగులు మాచర్ల దినకర్, కొత్తూరి సుధాకర్,అంజయ్య, రిటైర్డ్ ఉద్యోగులు ఎనగందుల రాజయ్య ,మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ , కొలపురి ప్రభాకర్, కొత్తూరి అశోక్, కొత్తూరి శ్రీనివాస్,గుడిసెల శ్రీకాంత్ , పెద్దెల్లి అనిల్,దీకొండ హరీష్, కడారి హరీష్,అనంతుల నరేష్, కడారి సాయి, పులిపాక సాయి, కడారి సాయి తదితరులు పాల్గొన్నారు.